## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన




- మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి
- నాచారంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న యువతకు సర్టిఫికెట్ల పంపిణీ

2

# అమ్మపల్లిలో ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర్‌రెడ్డి**



పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 14:

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధి లోని అమ్మపల్లిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారికి కన్సోలేషన్ ప్రైజ్‌లను సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు నాయక్ వార్డు సభ్యులు శ్వేతా వరలక్ష్మి పద్మ ఉద్యనాయక్ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ ఈ ఉపసర్పంచ్ ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



భారత సనాతన సంప్రదాయంలో సంక్రాంతికి ఎంతో విశిష్టత

2




# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

- మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి
- నాచారంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న యువతకు సర్టిఫికెట్ల పంపిణీ

**నాచారం, (ఫోకస్‌న్యూస్)-జనవరి 14:**

యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సమాజమంతా భాగస్వాములు కావాలని యాంటీ డ్రగ్ ఫోరం కన్వీనర్ మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. నాచారంలోని మదర్సా సుఫ్ఫతుల్ ముస్లిమీన్ హాస్టల్‌లో నాచారం ఎస్ఐ మైబెల్లి, ఎన్‌డిఎఫ్ కన్వీనర్ నంది కొండ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వ్యక్తి జీవితంతో పాటు కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణ, దేశ సేవ వైపు దృష్టి సారించాలని సూచించారు. గత డిసెంబర్ 31, జనవరి 6న నిర్వహించిన అవగాహన ర్యాలీల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు, యువతకు సీడీఎస్ బిల్డింగ్‌లో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మిగతా పాఠశాలల సర్టిఫికెట్ల పంపిణీ త్వరలో చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ ప్రతిభా పురస్కారానికి మద్దెల సుధాకర్ గౌడ్‌కు ఆహ్వానం



**పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 14**

ప్రముఖ కవి, రచయిత, కానిస్టేబుల్ మద్దెల సుధాకర్ గౌడ్ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పెద్దవంగర మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీశ్రీ కళా వేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న విజయవాడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తూ జాతీయ ప్రతిభా పురస్కారం ప్రదానం చేయనున్నారని చెప్పారు. ఈ కవి సమ్మేళనానికి శ్రీశ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం తనకు అధికారికంగా ఆహ్వానం పంపినట్లు సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. అలాగే కవి సమ్మేళనంలో తనకు కవిత్వం వినిపించే అవకాశం కల్పించినందుకు ప్రపంచ తెలుగు, సంస్కృత కళా వేదిక ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయిలో తన ప్రతిభను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరింత సాహిత్య సేవ అందిస్తానని సుధాకర్ గౌడ్ తెలిపారు.



## మీడియాపై రాజకీయ కక్షలు సరికాదు

- పత్రికా స్వేచ్ఛపై ప్రభుత్వ దాడిని నిరసిస్తూ జర్నలిస్టులు ఆందోళన

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 14:**

సమాజానికి మూల స్తంభమైన మీడియా ప్రతినిధులపై రాజకీయ కక్షలు సరికాదని ఐజేయు జాతీయ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ అన్నారు. అధికారులు, మంత్రుల వ్యవహారంపై వార్తా కథనం వెలువరించిన ఎన్ టీవీ మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు పత్రికలు, చానళ్లపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌ను ఎయిర్‌పోర్ట్‌లో అక్రమంగా అరెస్టు చేయడం ఆక్షేపణీయమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు.

# భారత సనాతన సంప్రదాయంలో సంక్రాంతికి ఎంతో విశిష్టత

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 14:**

పుష్యమాసంలో సూర్యుడు.. శని రాశి అయిన మకరంలో ప్రవేశించినప్పుడు మాత్రమే పండగ జరుపుకుంటారు. ఈ సారి మకర సంక్రాంతి జనవరి 15 గురువారం నాడు ఏర్పడనుంది. ఈ రోజున స్నానాపాదులు ఆచరించిది పూజారాధన చేసి దానధర్మాలు చేసినట్లయితే ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది. సూర్యుడు మకరంలో ప్రవేశించినప్పుడు సూర్యుడు, బుధుడు, గురుడు, చంద్రుడు, శనితో పాటు ఐదు గ్రహాల కలయిక ఉంటుంది. ఈ పండుగను మరింత పవిత్రంగా మారుస్తున్న ఈ సంక్రాంతిపై అనేక యాదృచ్ఛిక సంఘటనలు జరుగుతున్నాయి.

మళసంక్రాంతి రోజు సూర్యుడు ధనస్సు నుంచి మకరంలోకి ప్రవేశించనున్నాడు. ఈ రోజు సూర్యుడు తన కుమారుడైన శనిని కలవాడికి ఆయన ఇంటికే వస్తున్నాడని నమ్ముతారు. ఈ ప్రత్యేకమైన రోజును సంక్రాంతి అని పిలుస్తారు. ఈ ఏడాది మకర రాశిలో శని కదులుతున్న కారణంగా శుభకరంగా ఉంటుంది. అంతేకాకుండా మకర సంక్రాంతికి మరింత ప్రాముఖ్యత లభిస్తుంది. ఈ రోజున ఉత్తరాయణంలో మార్పు చెందుతాడు. శాస్త్రాల ప్రకారం ఉత్తరాయణ దేవతలు వగలు అని, దక్షిణాది దేవతలు రాత్రి అవుతుంది. సూర్యుడు ఉత్తరాయణంలో ప్రారంభమైనప్పుడు వేసవి కాలం ఆరంభమవుతుంది. ఈ రోజున దానం చేస్తే పునరుత్పాదక ధర్మం సాధించడానికి దారితీస్తుంది. అంతేకాకుండా అనేక జన్మలకు దారితీస్తుంది.

### ఇతిహాసాల్లో మకర సంక్రాంతి..

మకర సంక్రాంతి గురించి చాలా కథలు ఉన్నాయి. మొదటి కథ ప్రకారం శ్రీమద్భాగవత, దేవిపురాణంలో ప్రస్తావన ఉంది, శని తన తండ్రి అయిన సూర్యుడి పై పగ పెంచుకుంటాడు.. ఎందుకంటే తన తల్లి అయిన ఛాయ దేవి సూర్యుడికి రెండో భార్య మొదటి భార్య యమరాజుతో శని విపక్ష చూపిస్తాను. ఈ కారణంగా సూర్యభగవానుడు ఛాయదేవిని, శనిని దూరంగా ఉంచుతాడు. ఫలితంగా శని సూర్యుడిని కుష్టు వ్యాధి కలిగేలా శపిస్తాడు. సూర్యుడు కుష్టు వ్యాధిని చూసి యమరాజు చాలా భాదపడతాడు. ఈ వ్యాధి నుంచి తండ్రిని బయటపడేసేందుకు గాను కఠిన తపస్సు ఆచరిస్తాడు. ఇదిలా ఉండగా.. శనిపై ఆక్రోశంతో సూర్యుడు అతడి అధీనంలో ఉన్న కుంభరాశిని జ్వలిస్తాడు. దీంతో శని దేవుడు, ఆయన తల్లి ఛాయ దేవి బాధపడతారు. తన సవతి సోదరుడైన శనిని దుఃఖంలో ఉండటం చూసిన యమరాజు కరుణించాలని సూర్యదేవుడుకు శనిని విన్నవిస్తాడు. యమరాజు సూర్యుడిని ఒప్పించి కుంభంలోని తన ఇంటికి చేరుకున్నాడు. అక్కడ అంతా అగ్ని ఆహుతై ఉంటుంది. ఆ సమయంలో అక్కడ నల్లనువ్వులు తప్ప మరేమి లేవు. ఈ కారణంగా శనిదేవుడు సూర్యుడిని నల్లనువ్వులతో పూజస్తాడు. శని ఆరాధనతో సంతోషించిన భానుడు అతడి అనుగ్రహించి రెండో నివాసంగా మకర రాశిని బహుమతిగా అందజేస్తాడు. అదే మకర రాశి, సంపద, డబ్బుతో విరాజిల్లుతుండేలా ఈ ఇంటిని నింపుతాడు. సల్ల నువ్వుల కారణంగా శని తన కీర్తిని పొందిన కారణంగా అవి అంటే ఆయనకు అమితమైన ఇష్టం. ఈ కారణంగా సూర్యుడు, శని ఆరాధన మకర సంక్రాంతి ప్రారంభమవుతుంది. మకర సంక్రాంతికి సంబంధించిన రెండో కథ గంగా ఆగమనం. మకర సంక్రాంతి రోజునే భగీరథుడు.

ఆకాశ గంగను భూమిపై స్వాగతిస్తాడు. గంగ ముని ఆశ్రమాన్ని అనుసరించి సముద్రంలోకి ప్రవహిస్తుంది. ఈ రోజు గంగానది భూమిపైకి వచ్చిందని నమ్ముతారు. కాబట్టి ఈ రోజు గంగానదిలో స్నానం చేస్తే పుణ్య ఫలాలను పొందుతారని విశ్వసిస్తారు. తన పూర్వీకులకు తర్పణం సమర్పించేందుకు గాను గంగను భూమిపై ఆహ్వానిస్తాడు భగీరథ మహర్షి ఈ ప్రతిపాదనను గంగాదేవి అంగీకరించి మకర సంక్రాంతి రోజున వృథ్వీపైకి వస్తుంది. గంగా సాగర్లో ఈ రోజున ప్రత్యేక ఉత్సవం జరుపుతారు. మకర సంక్రాంతికి మరో పురాణగాథ కూడా ఉంది. భీష్మ పితామహుడు మహాభారత కాలంలో తన శరీరాన్ని అర్పించాడు. నూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే వరకు వేచి ఉంది. భీష్ముడు తన ప్రాణాన్ని త్యాగం చేస్తాడు. సూర్యుడు ఉత్తరాయణం సమయంలో శరీరాన్ని త్యజించే వారి ఆత్మలు నేరుగా స్వర్గానికి వెళ్తాయి. దీని ద్వారా వారి ఆత్మ జనన-మరణాల నుంచి విముక్తి పొందుతుంది. శీమహావిష్ణువు రాక్షసులను అంత చేయడం ద్వారా యుద్ధాన్ని ముగించినట్లు మకర సంక్రాంతిపై ఓ పురాణం ఉంది. మందార పర్వతం కింద ఉన్న అనురలందరినీ భగవంతుడు అణచివేసి ఈ రోజున దుర్మార్గం, ప్రతికూలతలకు ముగింపు పలుకుతాడు. మకర సంక్రాంతిని తమిళనాడులో పొంగల్ గా, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో సంక్రాంతి అని పిలుస్తారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇది చాలా పెద్ద పండుగ. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

**గుండెపుడి చైతన్య శర్మ**

# కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత

- ఉత్సాహంగా సంక్రాంతి క్రికెట్ సంబరాలు
- సర్పంచ్ దుంపల శ్రీదేవి, కుమారస్వామి

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 14:**

పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో స్పోర్ట్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఉత్సాహంగా కొనసాగుతున్న సంక్రాంతి కబడ్డీ మండల స్థాయి పోటీలు బుధవారం నాటికి ముగిసాయి. రంగాపురం వాసులకు మొదటి ప్రైజ్ విజేతలుగా గెలుపొందారు. వారికి బహుమతులు సర్పంచ్ దుంపల శ్రీదేవి కుమారస్వామి, వేముల రాము, లక్ష్మణ్ అందజేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రికెట్ వంటి క్రీడల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.యువత క్రీడలతోపాటు చదువులో కూడా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవర్ధన్, నీలం సాంబయ్య, వేముల వెంకన్న, రాము, లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



